# మోసాల కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- 60 ఏళ్లు ఆ పార్టీతో అరిగోసపడ్డం
- బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలి
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు



కోతులబాద్‌లో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పాలకుర్తి రూరల్, నవంబర్ 26: ఆరు దశాబ్దాల పాలనలో దేశాన్ని, తెలంగాణను అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా.. లేక 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా.. ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఆదివారం మండలంలోని కోతులబాద్, అయ్యంగారిపల్లి, తిరుమలగిరి, ముత్తారం, తొర్రూరు(జే), రాఘవపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి ఆయా గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మోసాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తామని టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 10 హెచ్‌పీ మోటార్లు రైతాంగానికి ఎవరు కొనిస్తరని ఆయన ప్రశ్నించారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాల్నా.. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించుకోవాలన్నారు. రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలని ఆయన కోరారు. 40 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. కొత్తగా అమెరికా నుంచి వచ్చిన వారికి ప్రజల కష్ట సుఖాలు ఏం తెలుసని ప్రశ్నించారు. నియోజక వర్గ ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉన్నానని, కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవ చేశానని గుర్తు చేశారు. సొంత డబ్బులతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లు ఇప్పించానని తెలిపారు. తాను మళ్లీ గెలిచాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానన్నారు. గ్రామాల్లో కోతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, ప్రజల ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి కోరారు.

**ఎర్రబెల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మొద్దని కోరారు. 15 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎర్రబెల్లిని మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, యూత్ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి వినయ్‌రావు, సర్పంచ్‌లు గాదరి యాదమ్మ సోమన్న, ముస్కు రజిత కర్ణాకర్, కల్వల భాస్కర్‌రెడ్డి, నాయిని మల్లారెడ్డి, ఎంపీటీసీలు కోడిశాల యాదగిరి, మడిపెల్లి కౌసల్య సోమయ్య, మడిపెల్లి వేణు, ఉప సర్పంచ్ బక్క నాగరాజు, పసులాది సోమనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు దామెర సోమన్న, కూటికంటి పరశురాములు, రామిరెడ్డి, ఈర్ల రాజు, నల్ల రమేశ్, పెంతల కుమారస్వామి, చింతకింది ఉపేందర్, మాజీ సర్పంచ్ కూటికంటి రాజు శ్రీలత, కూటికంటి నరేశ్, కొడగాని సుధాకర్, పులి ప్రభాకర్, గొటుకుల సోమనాథం, లొంక మల్లేశం, పసులాది శంకర్, కడుదుల సంపత్, పొన్నాల భాస్కర్‌రెడ్డి, రేగుల నర్సయ్య, మారం యశ్వంత్, చెంచు కర్ణాకర్, రాగం కొమురెల్లి, ప్రతాప్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో బోనమెత్తిన మంత్రి దయాకర్‌రావు



గుండెంగ గ్రామంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు

- బీఆర్ఎస్ సుపరిపాలనతోనే అభివృద్ధి సాధ్యం
- మంత్రి సత్యవతి రాథోడ్
- ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో గూడూరు మండలంలో ప్రచారం

గూడూరు, నవంబర్ 26 : బీఆర్ఎస్ సుపరిపాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమైందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం ఆమె మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్‌తో కలిసి గూడూరు మండలంలోని గుండెంగ, టీఆర్ఎస్ తండా, రాజన్‌పల్లి, నాయకపల్లి, బొల్లపల్లి, తీగలవేణి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుండెంగ గ్రామంలో ప్రజలు మంగళహారతులు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. వందలాదిగా మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే అనేక పార్టీల నాయకులు మాయ మాటలతో మోసం చేసేందుకు వస్తారని, వాటి పట్టించుకోవద్దన్నారు. నిరంతరం మీ వెంటే ఉంటున్న శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఏజెన్సీ మండలమైన గూడూరులో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వేల ఎకరాలకు పోడుభూమి పట్టాలిచ్చి రైతు బంధు, రైతుబీమా వర్తింపజేశామన్నారు. బీఆర్ఎస్ మూడోసారి బంపర్ మెజార్టీతో గెలవబోతున్నదని, ఈ సారి అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లు రూ.5వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, తెల్లకార్డు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు, ప్రతి ఇంటికి సన్నబియ్యం, రూ.400 గ్యాస్ సిలిండర్, రూ.15లక్షల పరిమితితో ఆరోగ్యబీమా అందిస్తామన్నారు. గిరిజనులకు పోడు పట్టాలిచ్చామని, ప్రభుత్వం రాగానే బీసీలకు సైతం పట్టాలిచ్చి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు బీరవెళ్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, కాసీం, సంపత్‌రావు, ఆరె వీరన్న, ముక్కా లక్ష్మణ్‌రావు, బోడ కిషన్, రహీం పాష, నూకల సురేందర్, కతార్‌సింగ్, కోడి రవి, ఏదునూరి వెంకన్న, బాలూనాయక్, వేం మోహన్‌రెడ్డి, చీకటి శ్రీనివాస్, హరినాయక్, నవీన్, సురేశ్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి లేదు..

- బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతుంది
- కార్యకర్తలు కష్టపడి పని చేయాలి
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సత్యవతి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

కేసముద్రం/ఇనుగుర్తి, నవంబర్ 26 : రాష్ట్రం కాంగ్రెస్ గాలి వీయడం లేదని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. కేసముద్రం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, ఇనుగుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో ఆమె మాట్లాడారు. 47 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలు, రైతుల కష్టాలను గుర్తించి పరిష్కరించలేదన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కీముల కంటే స్కాములే ఎక్కువ జరిగాయని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పంట పెట్టుబడికి ఆర్థిక సహాయం, మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5లక్షల బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కల్యాణలక్ష్మి , ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు పేద ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం కలిగిస్తున్నాయన్నారు. 'మన ఊరు– మన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కల్యాణలక్ష్మి వంటి పథకాలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 5 గంటల కరెంటు ఇచ్చి రైతులకు గోస పెడుతారని అన్నారు. ఈ సారి అధికారంలోకి రాగానే రూ.400 కే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా, రూ.15లక్షల పరిమితితో ఆరోగ్యరక్ష, పేద మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున అందజేస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలు ఒక్క శంకర్‌నాయక్ ఎన్నికలు కావని, ప్రతి ఒక్కరి ఎన్నికలని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తేనే సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లకు నామినేటెడ్ పోస్టులు వస్తాయని, కార్యకర్తలు ఈ విషయాన్ని గుర్తుంచుకొని సైనికుల్లా పని చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి రోగుల నాడి పట్టుకొని మందులు రాయడం తప్ప.., ప్రజల నాడి తెల్వదని , అభివృద్ధి చేయలేడన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మానుకోటను బంగారు కోటగా తీర్చిదిద్దారని, ఇంజినీరింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల, మెడికల్ కళాశాల తీసుకొచ్చి ఎడ్యుకేషన్ హబ్ మార్చాడని తెలిపారు. శంకర్‌నాయక్ గెలుపు ఖాయమైందని, ఆరు అడుగుల బుల్లెట్ మంత్రి హరీశ్‌రావు రాకతో మరింత బలం చేకూరిందన్నారు. ఎన్నికలకు మరో మూడురోజులే ఉన్నందున నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, జిల్లా నాయకులు నీలం దుర్గేశ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు గుగులోత్ వీరూనాయక్, ధరావత్ భీమానాయక్, బోడ రాజేందర్, యాకరాజ్యం, సూరయ్య, కొండపల్లి రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఇనుగుర్తి మండల వర్కింగ్ మహేందర్‌రెడ్డి, కేసముద్రం ఏఎంసీ డైరెక్టర్ హరీశ్‌నాయక్,ఇనుగుర్తి సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, జాటోత్ అరుణాహరిచంద్‌నాయక్, బానోత్ రామన్ననాయక్,ఎంపీటీసీలు పింగిలి రజితాశ్రీనివాస్, మాలోత్ మంజులామంగ్యానాయక్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మండల యూత్ మాజీ అధ్యక్షుడు మధు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి దార్ల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, సట్ల భిక్షం, గాడుదుల రాజన్న, పప్పుల వెంకన్న పాల్గొన్నారు.

